**Name of publication: Andhra Jyothi**

**Date: November 23, 2019**

## పంచాయతీరాజ్ వ్యవస్థపై శిక్షణ




మాట్లాడుతున్న ఎంపీడీఓ పద్మావతి

**మేడ్చల్ రూరల్ :** మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల వార్డు సభ్యులకు శుక్రవారం పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సెహగల్ ఫౌండేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి అధ్యక్షతన పంచాయతీరాజ్ వ్యవస్థపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామంలో వార్డు సభ్యులు తమ తమ వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెహగల్ ఫౌండేషన్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.హరిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో గ్రామ ప్రణాళిక ఏర్పాటు చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. నిధులను సక్రమంగా ఉపయోగించి గ్రామ అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో పూడూరు, రావల్‌కోల్, సోమారం, ఎల్లంపేట, గ్రామాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు జడ్పీటీసీ శైలజారెడ్డి, ఎండీఓ పద్మావతి, సెహగల్ ఫౌండేషన్ సభ్యులు బి.నాగేశ్వరి, రెహాన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన వార్డు సభ్యులు

# Ward members have to take part in development

Medchal: Padma Jagan Reddy, President of Mandala Parishat, stated that ward members have to take part in the development of the village as part of a one-day training programme on Panchayat Raj Institutions organized by the Sehgal Foundation. Ward members of Gram Panchayats of the mandal met at the office of the Mandala Parishat. She advised ward members to utilize the training programme. S. Hari Prasad, project officer, Sehgal Foundation, also addressed the gathering and said that every village has to prepare the village development plan and act accordingly to reach their goals. Utilizing the funds properly toward the needs of the village, the village can turn into a model village. Ward members, Co-option members of the villages Gowdavelli, Railapur, Bandamadaram, Srirangavaram, Nuthankal, Konaipalli, Maisireddipalli, Lingapur, Dabilpur, Shailaja participated.